RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 377 | 15 శుక్రవారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి



మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు.సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు.సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు.తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# నీట్ పరీక్ష రద్దుపై

## రేవంత్ రెడ్డి స్పందన



**పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు**

**పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి**

**పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య**

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

# ఇక ఫస్టియర్ లోనూ ప్రాక్టికల్స్...

## తెలంగాణ ఇంటర్ లో కీలక మార్పులు!

ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు చేపట్టేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఫస్టియర్ నుంచి ప్రాక్టికల్స్, ఫైనల్ పరీక్షకు మార్కుల తగ్గింపు వంటి వివిధ మార్పులు చోటుచేసుకోనున్నాయి. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు చేసింది.ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించేవారు. ఇక నుంచి ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ఉంటాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఫస్టియర్, సెకండియర్‌లలో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహణ ఉంటుంది. దీంతో విద్యార్థులు ఫస్టియర్‌లోనూ థియరీతో పాటు ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది.మ్యాథ్స్ బోధనలోనూ సంప్రదాయ పద్ధతికి భిన్నంగా, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను తీసుకురానుంది. దీని ద్వారా విద్యార్థులు సూత్రాలను సులభంగా అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపుందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్షలు ఉన్నాయి. ఈ మార్కులను 60కి తగ్గించే అవకాశముంది. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ఆధారంగా మిగిలిన మార్కులను కేటాయించవచ్చని సమాచారం.తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వంటి భాషా విభాగాల్లో కూడా 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ కింద కేటాయించనుంది. సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్ రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు కేటాయించే అవకాశం ఉంది. ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గించే అవకాశం ఉందని విద్యావేత్తలు భావిస్తున్నారు. దీంతో కేవలం ఫైనల్ పరీక్ష ఆధారంగా మాత్రమే కాకుండా, సంవత్సరం పొడువునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి వస్తుంది. విద్యర్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించే లక్ష్యంతో జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఫార్ములా ఈ-కార్ రేసు...

## కేటీఆర్ కు నోటీసులు



ఫార్ములా ఈ-కార్ రేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావులకు సమన్లు జారీ అయ్యాయి. జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు అందులో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

## కొనుగోళ్లలో వేగం పెంచండి


### రైతులకు అన్యాయం జరగకుండా చూడండి

### మహబూబాబాద్ కలెక్టర్‌తో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ జిల్లాలో మక్కలు, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతున్నదని, వెంటనే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు కలెక్టర్ స్నేహా శబరీష్‌ను కోరారు. గురువారం మానుకోటలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మక్కలు, ధా న్యం కాంటాలు వేయడంలో మీనమేషాలు లెక్కి స్తూ రైతులను రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నదన్నారు.ప్రతి సెంటర్‌లో అన్నదాతలు ఆకలితో అలమటిస్తున్నారని, కొనుగోళ్ల విషయం లో అధికారులకు ముందు చూపు లేదన్నా రు. చాలా కేంద్రాల్లో సరైన వసతులు లేవని, కాంటా లు కాక రైతులు గోస పడుతున్నారన్నా రు. కాగా, ఎస్పీ శబరీష్‌తో కలిసి మార్కెట్‌కు వచ్చిన కలెక్టర్‌కు రైతులు పడుతున్న ఇబ్బందులను తక్కళ్లపల్లి వివరించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, ప్రతి గింజను ప్రభు త్వం కొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలా గే రైతులకు అన్యాయం జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అన్నదాతలకు భరోసా కల్పించాలని కోరారు.

## గ్రేహౌండ్స్, ఆక్టోపస్ రాష్ట్రానికే గర్వకారణం : డీజీపీ



గ్రేహౌండ్స్, అక్టోపస్ దళాలు తెలంగాణకే గర్వకారణమని డీజీపీ ఆనంద్ కొనియాడారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని ఆక్టోపస్ కమాండో శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డీజీపీ కమాండోలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గ్రేహౌండ్స్‌కు సంబంధించి 708 సరెండర్డ్ పోస్టుల ప్రతిపాదన ప్రస్తుతం ప్రభు త్వ పరిశీలనలో ఉన్నదని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులకు వివరించారు.గ్రేహౌండ్స్ సిబ్బంది సర్దుబాటుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందిన తర్వాతే వారిని మా తృ విభాగాలకు పంపే ప్రక్రియ చేపడుతామని స్పష్టం చేశారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి అందిస్తున్న శిక్షణ ప్రమాణాలు, పాఠ్యాంశాలు, మాడ్యూల్స్ లో నిరంతరం ఆధునీకరణ ఉండాలని స్పష్టం చేశారు. ము ఖ్యంగా స్పె షల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్) బృందాల పనితీరును, శిక్షణ విభాగాన్ని డీజీపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమావేశంలో ఎస్పీ(అడ్మిన్) ఎం.వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ(ఆపరేషన్స్) సీహెచ్ రఘునందన్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



ఎన్నికల కమిషనర్ల చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఎన్నికల కమిషనర్ల నియామకానికి ఏర్పాటు చేసిన ఎంపిక కమిటీలో కేంద్ర కేబినెట్ మంత్రిని చేర్చడం వెనుక ఉన్న హేతుబద్ధతను సుప్రీంకోర్టు ఈరోజు ప్రశ్నించింది. నియామక ప్రక్రియలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, క్యాబినెట్ మంత్రితో కూడిన ప్యానెల్ ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకంపై నిర్ణయం తీసుకుంటుంది.నియామక ప్రక్రియపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక ప్రశ్నలు సంధించారు. సీబీఐ డైరెక్టర్ నియామక ప్యానెల్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉంటున్నారని, ఎన్నికల సంఘం విషయంలో అలా ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. కనీసం స్వతంత్ర సభ్యుడు ఎందుకు ఉండకూడదని అటార్నీ జనరల్‌ను ప్రశ్నించారు.ప్రధానమంత్రి ఒక వ్యక్తిని నియమిస్తే, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు మరొకరిని నియమిస్తారని, అలాంటి సందర్భాలలో కేబినెట్ మంత్రిగా ఉన్నవారు ప్రతిపక్ష నాయకుడికి మద్దతు తెలిపే అవకాశం ఉంటుందా? అని ప్రశ్నించారు. ఆచరణలో అన్ని సందర్భాలలో అలా జరగకపోవచ్చని అటార్నీ జనరల్ సమాధానం ఇచ్చారు.ప్రధాని నిర్ణయాన్ని కేబినెట్ మంత్రి వ్యతిరేకించరని, అప్పుడు ప్రతిపక్ష నాయకుడు ఒక్కరే అవుతారని, దీంతో 2:1తో ప్రధాని సూచించిన వారు నియమించబడతారని జస్టిస్ దీపాంకర్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడి పాత్ర కేవలం అలంకారప్రాయమే అని అభిప్రాయపడ్డారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేస్తున్నట్లు ప్రజలు భావించాలని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# చింతపల్లి గూడలో చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల డిమాండ్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:- శంషాబాద్ జోనల్, కొంగర కలన్ డివిజన్, చింతపల్లి గూడ గ్రామంలోని ప్రగతి వెంచర్‌లో ఉన్న పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించాలని గ్రామ ప్రజలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. సుమారు శతాబ్ద కాల చరిత్ర కలిగిన ఈ దేవాలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతూ వచ్చిందని స్థానికులు తెలిపారు.గ్రామ పెద్దల వివరాల ప్రకారం, తరతరాలుగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గ్రామోత్సవాలు కూడా నిర్వహించేవారని చెప్పారు. భక్తుల కోరికలు నెరవేర్చే దేవాలయంగా చెన్నకేశవ స్వామి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అయితే ఇటీవల వెంచర్ అభివృద్ధి పనుల పేరుతో ఆలయ నిర్మాణాన్ని తొలగించారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ ఘటనతో గ్రామ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆలయాన్ని యథాతథంగా పునర్నిర్మించి భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు. "గ్రామ దైవంగా భావించే ఆలయాన్ని తొలగించడం బాధాకరం. వెంటనే ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి" అని స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన దళిత చైతన్య వేదిక (డీసీవీ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆలయ కూల్చివేత ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రజల మతపరమైన విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాజకీయ ఒత్తిళ్లు వద్దు

## పాలనకు ఆటంకాలు తొలగించాలంటూ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులు, అధికారులపై కొనసాగుతున్న ఒత్తిళ్లు మరియు జోక్యాల కారణంగా స్థానిక పాలన దెబ్బతింటోందని ఆరోపిస్తూ జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయికి మున్సిపల్ ప్రజాప్రతినిధుల బృందం వినతి పత్రం సమర్పించింది. మున్సిపల్ పరిపాలనను రాజకీయ వివాదాల వేదికగా మార్చకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు సక్రమంగా కొనసాగాల్సిన సమయంలో అనవసర జోక్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తమపై అక్రమ కేసులు నమోదు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఎన్నికైన ప్రతినిధుల గౌరవాన్ని కాపాడుతూ, మున్సిపల్ పాలన సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలని కోరారు. వైస్ ఛైర్ పర్సన్ ముత్యాల శ్యామల మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపు ధోరణులతో మున్సిపాలిటీ పనితీరును అడ్డుకోవడం వల్ల చివరికి నష్టపోయేది ప్రజలేనని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసే వాతావరణం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొని, మున్సిపల్ వ్యవహారాల్లో అనవసర జోక్యాలు నిలిపివేసి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజల దాహార్తికి చెక్.. మంచాల మండలానికి రూ.24.90 లక్షల తాగునీటి నిధులు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :- ఇబ్రహీంపట్నం, ప్రజాసంక్షేమమే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల అవసరాల పరిష్కారమే ఆయన ప్రధాన సంకల్పమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో డీఎంఎఫ్‌టీఎఫ్ నిధుల ద్వారా మంచాల మండలంలోని పలు గ్రామాలకు తాగునీటి సౌకర్యాల అభివృద్ధి కోసం రూ. 24.90 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో నూతన బోర్‌వెల్లు, మోటార్లు, పైప్‌లైన్లు ఏర్పాటు చేసి గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామాల వారీగా నోములకు రూ. 4 లక్షలు, లోయపల్లికి రూ. 5 లక్షలు, ఆంబోత్ తండాకు రూ. 3 లక్షలు, ఆరుట్లకు రూ. 4 లక్షలు, సత్తి తండాకు రూ. 3.90 లక్షలు, ఆగపల్లికి రూ. 5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మార సురేష్ పేర్కొన్నారు.

# డీజీపీ సి.వి. ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:- ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆక్టోపస్ క్యాంపస్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ను ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుత్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, పోలీసు శాఖ పనితీరు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. డీజీపీని కలవడం గౌరవంగా భావిస్తున్నానని సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

# జనగణన సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :- రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో జనగణన2027లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్యుమరేటర్లు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్‌లలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి స్థాయిలో సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు కావాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిగలకుండా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వేలో సేకరించే సమాచారాన్ని సకాలంలో డిజిటల్ ఎంట్రీల రూపంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి వారి సహకారం పొందాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత గడువులోపు ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:- రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు.రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయడంతో పాటు వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను కూడా పరిశీలించారు. వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పలిన్‌లు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్, మార్క్‌ఫెడ్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థుల చేరికలు పెంచాలి

## జయశంకర్ బడిబాట పేరెంట్ టీచర్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:- రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలోని నేదునూర్ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో నిర్వహించిన "జయశంకర్ బడిబాట" పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఈ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తూ, అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాల్లో భాగంగా జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో తరచుగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల విద్యా పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేస్తారని, అదే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత అర్హత కలిగిన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫాంలు వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అన్ని రకాల మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నిలుస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే నేడు అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని పేర్కొన్న కలెక్టర్, అక్కడ చదివే విద్యార్థుల్లో సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, పరిష్కార మార్గాలను అన్వేషించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.

అనంతరం 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నేదునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఎంపీడీవో, తహశీల్దార్ గోపాల్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాయపోల్‌లో జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన హిందూ సమ్మేళనం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :- రాయపోల్ గ్రామంలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవాల నడుమ ఘనంగా జరిగింది. తెల్లవారుజామున 6 గంటలకు గ్రామ పురోహితుడు పప్పు సుబ్రహ్మణ్య శర్మ నేతృత్వంలో గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం రోజు పొడవునా భక్తి కార్యక్రమాలు కొనసాగగా, సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తరువాత సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన హిందూ సమ్మేళన ఆహ్వాన సభకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రవీణ్ పవన్ దాస్ తన ఆధ్యాత్మిక ప్రసంగంతో సభికులను ఆకట్టుకున్నారు. హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించి అందరిలో ఆధ్యాత్మిక చైతన్యం నింపారు. అలాగే దిల్‌సుఖ్‌నగర్ భాగ్ బౌద్ధిక్ టోళీ సభ్యుడు శ్రీరాం సుధాకర్, మహేశ్వరం భాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ చీర నరసింహ ప్రసంగాలు సభకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. వారి ఉపన్యాసాల సమయంలో సభా ప్రాంగణం మొత్తం "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగిపోయింది. ఈ మహాసభలో గ్రామ పెద్దలు, విద్యావేత్తలు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, ఆధ్యాత్మిక బృందాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. క్రీ.శే. నల్ల బుచ్చయ్య గౌడ్ స్మారకార్థం ఆయన మనుమడు నల్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు నిర్వహించారు. మొత్తం కార్యక్రమాన్ని గ్రామ ప్రధాన గురుస్వాములు సమన్వయం చేసి విజయవంతంగా పూర్తి చేశారు.

RNI No Tel / 2012 /4241 | THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER | తెలుగు దిన పత్రిక | hyderabadestate.co.in

# మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు..

## బండి భగీరథ అరెస్టు చేయాలని సీపీఎం ఎల్బీనగర్ కమిటీ డిమాండ్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :-
ఎల్బీనగర్, మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొట్టేపాకు రామస్వామి అధ్యక్షత వహించగా, సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే బండి భగీరథను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోక్సో కేసు నమోదైన 48 గంటల్లోపు నిందితుడిని అరెస్టు చేసి శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వాల మెతక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.



బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని ఆరోపించారు. కేంద్ర మంత్రి కుమారుడిపై ఇంత తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పటికీ అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్‌కు అవకాశం కల్పించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. అలాగే, రాజకీయ పలుకుబడితో కేసును నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, బాధిత కుటుంబంపైనే అసత్య ఆరోపణలు చేస్తూ సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. "బేటీ బచావో బేటీ పడావో" నినాదం కేవలం మాటలకే పరిమితమైందని, మహిళల భద్రత విషయంలో బీజేపీ బాధ్యతారాహిత్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే వెంటనే బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పించి, బండి భగీరథను అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పి.రామస్వామి, భారతమ్మ, ఝాన్సీ, తడబోయిన కృష్ణమూర్తి, లక్ష్మమ్మ, వరలక్ష్మి, గుండప్ప, చంద్రయ్య, లక్ష్మి, అనురాధ, రమేష్, వెంకటమ్మ, కొద్దాదిన్, సచిన్ టెండుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లికేజీకి కేంద్ర విద్య మంత్రి బాధ్యత వహించాలి

## – సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:-
దేశ వ్యాప్తంగా వైద్య విద్యని అభ్యశించటానికి నర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లికేజి కావటానికి కేంద్ర విద్య మంత్రి బాధ్యత వహించాలని సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అన్నారు.మెట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నీట్ పరీక్షని దేశ వ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది విద్యార్థులు రాసారని వాళ్లంతా నేడు భయందోళనలో ఉన్నారని అన్నారు.ఈ చర్య వల్ల డాక్టర్ కావాలనే ఆశతో ఉన్న లక్షలాది మంది విద్యార్థుల ఆశల మీద నీళ్లు చెల్లినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేసారు.సమయం కేటాయించి కష్టపడి చదివిన విద్యార్థులు అయోమయంలో ఉన్నారని ఈ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తన పారదర్శికతను నిరూపించుకోలేక పోయిందని విమర్శించారు.ఈ పేపర్ లికేజి కి పాల్పడిన కార్పొరేట్ విద్య మాఫియా పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ. ఈ కేసును సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపి లికేజితో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తి బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ పేపర్ లికేజీతో కేంద్ర ప్రభుత్వానికి విద్య రంగం పట్ల ఉన్న నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది అని అన్నారు.ఇలాంటి పేపర్ లికేజీల కారణంగా అనేక



మంది విద్యార్థులు అసంతృప్తి ప్రాణాలు కూడా కోల్పోతారని కాబట్టి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్య రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు.

# బండి భగీరథ్ అరెస్టుకు సిపిఎం రాస్తారోకో..

## కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14 :-
మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద నాగార్జునసాగర్ రహదారిపై అరగంటపాటు రాస్తారోకో చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్ మాట్లాడుతూ, మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో బాధితురాలి కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసి అనేక రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితుడిపై తగిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యవహారం విస్తృతంగా చర్చకు వస్తున్నప్పటికీ నిందితుడు ఇంకా పోలీసులకు చిక్కకపోవడం వెనుక కారణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో తక్షణ చర్యలు అవసరమని, కానీ ఈ ఘటనలో మాత్రం ఆలస్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ



కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధితురాలికి న్యాయం చేయాలంటే నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫోక్సో, అత్యాచారం, బ్లాక్‌మెయిల్ తదితర సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు పి. శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు బడుగు శంకరయ్య, శాఖ కార్యదర్శి ఐతరాజ్ కృష్ణతో పాటు అరెడ్ల మాధవరెడ్డి, లక్ష్మణ్, బండ బీరప్ప, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, గుడ్ల వినోద్ కుమార్, జి.సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం కవి డబ్బీకార్ శంకర్ జీకి రాష్ట్ర స్థాయి గౌరవం


### తెలంగాణ సారస్వత పరిషత్తు ఉత్తమ తెలుగు సాహిత్య గ్రంథ పురస్కారం

### శ్రీమద్రామాయణము'కు ప్రథమ బహుమతి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:-
తెలంగాణ సాహిత్య రంగంలో ఇబ్రహీంపట్నం పేరు మరోసారి ప్రతిష్టాత్మకంగా నిలిచింది. తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర స్థాయిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్తమ తెలుగు సాహిత్య గ్రంథాల పోటీల ఫలితాల్లో, 2026 సంవత్సరానికి పద్య/గేయ కవితా విభాగంలో ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డబ్బీకార్ శంకర్ జీ రచించిన 'శ్రీమద్రామాయణము' గ్రంథం ప్రథమ బహుమతిని సాధించింది. ఈ విజయం స్థానిక సాహిత్య వర్గాల్లో ఆనందోత్సాహాలను నింపింది. తెలుగు భాషా సౌందర్యాన్ని, భారతీయ సంస్కృతి విలువలను, శ్రీరాముని ఆదర్శ జీవన తత్వాన్ని పద్యరూపంలో అద్భుతంగా ఆవిష్కరించిన ఈ గ్రంథానికి న్యాయనిర్ణేతలు విశేష ప్రశంసలు అందజేశారు. సాంప్రదాయ సాహిత్య పరిమళాలను ఆధునిక భావవ్యక్తీకరణతో మేళవిస్తూ రచయిత చూపిన ప్రతిభ ఈ పురస్కారానికి కారణమైందని సాహిత్య ప్రముఖులు అభిప్రాయపడ్డారు. డబ్బీకార్ శంకర్ జీ గత కొన్నేళ్లుగా తెలుగు సాహిత్య సేవలో విశిష్ట కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పద్యరచన, గేయకవిత్వం, ఆధ్యాత్మిక సాహిత్యం రంగాల్లో ఆయనకున్న పట్టుదల, భాషపై పట్టు, భావవ్యక్తీకరణ పాఠకులను ఆకట్టుకుంటున్నాయి. 'శ్రీమద్రామాయణము' గ్రంథం ద్వారా ఆయన రామాయణంలోని ధార్మికత, నీతి, మానవీయ విలువలను సులభమైన శైలిలో పాఠకులకు అందించారని సాహిత్యవేత్తలు కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, ప్రజాప్రతినిధులు డబ్బీకార్ శంకర్ జీకి అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం ద్వారా యువ రచయితలకు కూడా ఆయన ఆదర్శంగా నిలిచారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రకటించిన ఈ పురస్కారం తెలుగు సాహిత్యానికి ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నిలిచిందని సాహిత్య వర్గాలు పేర్కొంటున్నాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని విలువైన రచనలు అందించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లపై ఉమ్మడి నల్గొండ జిల్లాలో సమీక్ష సమావేశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:-
నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి యాసంగి ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ధాన్యంలో తేమ శాతం పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, ధాన్యం రవాణా మరియు నిల్వ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కూడా స్పష్టం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వేగంగా తరలించేలా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. రైతులు పండించిన పంటకు సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, కొనుగోలు వ్యవస్థను మరింత బలోపేతం చేసి రైతులకు పూర్తి సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సమావేశంలో వెల్లడించారు.
ఈ సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్సీలు, సివిల్ సప్లై శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు తదితరులు హాజరయ్యారు.

# స్నేహితుని కుటుంబాన్ని ఆదుకున్న 2003 2004 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 14 )
పదవ తరగతి క్లాస్మేట్ పాండు నాయక్ బెడ్ క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందడం తీరని లోటు అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అన్నారు తన క్లాస్మేట్స్ అందరూ కలిసి 65000 వేల రూపాయలు అదుకోవడం




జరిగింది ఈ కార్యక్రమంలో పాండు కుటుంబ సభ్యులు తోటి విద్యార్థులు అర్జున్ రాములు రఘుపతి రణధీర్ రెడ్డి రవీందర్ మహేందర్ రెడ్డి తోటి విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు

### దూసకంటి వారి వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 14:)
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ప్రిన్స్ ప్యాలెస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన దూసకంటి వినయ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. జటావత్ జీవుల నాయక్. దూసకంటి సురేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

# మహేశ్వరం మండలంలో మహిళ అదృశ్యం

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే మే 14:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన దుగ్గిరాల రాజేష్ (36) తన భార్య అనిత (30) కనిపించకుండా పోయిందని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కుటుంబంలో డబ్బు విషయంపై జరిగిన గొడవ అనంతరం అనిత ఈ నెల 6వ తేదీ తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని, మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మహేశ్వరం పోలీస్ స్టేషన్: 8712662684 ఇన్‌స్పెక్టర్: 8712662368 ఎస్ఐ ఆఫ్ పోలీస్: 8712662404



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
15 శుక్రవారం మే 2026

# బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

## మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 14:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో... మహేశ్వరం మండల ముస్లిం సంఘాలతో పీస్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం మండల వివిధ గ్రామాల ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి. సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్. మరియు ప్రసాద్. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ . బక్రీద్ పండుగ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. నాగారం గ్రామ సర్పంచ్ లింగం ముదిరాజ్. నందు పల్లి గ్రామ ఉప సర్పంచ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్ . నాగారం గ్రామ పంచాయతీ సభ్యులు మొహమ్మద్ షాబుద్దీన్ ఖాన్ . మొహమ్మద్ నయీమ్ ఖాన్ .మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ లతీఫ్ ఖాన్. బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ కమల్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అన్వర్ ఖాన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్. మహేశ్వరం గ్రామ ముస్లిం పెద్దలు షేక్ ఇబ్రహీం. మహమ్మద్ ఇక్బాల్. మొహమ్మద్ జాంగిర్ ఖురేషి. గట్టుపల్లి ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖయ్యూం. ఉపాధ్యక్షులు మహమ్మద్ మహమూద్. మహమ్మద్ ఉమర్. దుబ్బచర్ల ముస్లిం సొసైటీ సభ్యులు సయ్యద్ రిజ్వాన్. మహమ్మద్ రావుఫ్. అమీర్పేట్ ముస్లిం సొసైటీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మిస్కిన్. సభ్యులు వాజిద్. నాగారం గ్రామ ముస్లిం సొసైటీ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్. నాయకులు మొహమ్మద్ అంజద్ ఖాన్. మమ్మద్ ముక్తార్ ఖాన్. మహమ్మద్ చాంద్. షేక్ అమిరుద్దీన్. షేక్ ఖాజా. మొహమ్మద్ అన్వర్ ఖాన్. మొహమ్మద్ జాకీర్. నందు పల్లి గ్రామ ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖలీల్. ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా. మొహమ్మద్ ఆరిఫ్ పాషా. తదితరులు పీస్ మీటింగ్ లో హాజరైన మహేశ్వరం పోలీస్ అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో

## పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 14:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని 1 వ వార్డు లో కనగట్ల వినోద మైసయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యాల దేవేందర్. కనగట్ల శ్రీశైలం ముదిరాజ్ .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్.14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పినమౌని శ్రీకాంత్ ముదిరాజ్. తదితరులు పాల్గొని గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

# 20న హైదరాబాద్ లో మందుల షాపులు బంద్




హైదరాబాద్, మే 14: ఇ-ఫార్మసీ, ధరల సమస్య, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి నిర్దిష్టమైన విధానపరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా ఒక రోజు బంద్ కు పిలుపునిచ్చింది. ఏఐఓసీడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరగనున్న బంద్ పై జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ బంద్ లో పాల్గొని మందుల షాపులను మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు సంజయ్ కుమార్ మోడీ, చౌదరి, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, నవనీత్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా, డి.నాగభూషణం, ఎమ్మాడి రాములు, వై.అరవింద్ కుమార్, సతీష్ కుమార్, అరవింద్ కుమార్ అగర్వాల్, మేమత్ కుమార్, రామ్ ప్రకాష్ అగర్వాల్, శరద్ గుప్తా, కేశవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# అవతారాలు మార్చినా ప్రజల తీర్పు మారదు

## : ప్రతిపక్షాలపై పొంగులేటి విమర్శలు

## రైతులను వేధించిన వారే ఇప్పుడు ప్రేమ నటన చేస్తున్నారు : పొంగులేటి ఫైర్






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 14:-
ఏదులాపురం, ప్రజలను పదేళ్ల పాటు ఇబ్బందులకు గురిచేసిన వారు ఇప్పుడు కొత్త కొత్త వేషాలతో ముందుకు వచ్చినా ప్రజలు నమ్మబోరని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' క్లస్టర్-1 సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో రైతులను వరి సాగు చేయొద్దని హెచ్చరించిన నాయకులు ఇప్పుడు రైతుల కోసం పోరాడుతున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు. కుండీలలో మొక్కలు పెట్టుకుని, ప్రదర్శనలు చేస్తూ ఫోటోలు దిగితే ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. గత పాలనలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని, ప్రస్తుతం మాత్రం ప్రభుత్వం స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ గడపగడపకు చేరుతోందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు అసహనంతో విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఎన్నోసార్లు తిరస్కరించినా ఇంకా కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి బలంగా ఉందని, అలాంటి ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాటలకే పరిమితం కాదని, చేతల్లో అభివృద్ధి చూపిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, నిరుద్యోగులకు త్వరలో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని, ప్రస్తుతం మాత్రం ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మందమర్రి సింగరేణి గనిపై ఘనంగా శ్రమ శక్తి అవార్డు గ్రహీతల సన్మానం.

## గనిలోపలికి దిగి పని ప్రదేశాలను పరిశీలించిన మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్ ఎస్టేట్ 14మే
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని కె.కె -5 గనిపై శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ లను సన్మానించే కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెల కట్టలేనిదని కొనియాడారు. అనంతరం ఆయన గని పరిసరాల్లో కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గనిపై పనిచేసే ప్రతి కార్మికుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ పురోభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు. శ్రమ శక్తి అవార్డు గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ ల ప్రతిభను అభినందిస్తూ మంత్రి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి, రాబోయే కోల్ బ్లాక్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్త గనులు కొత్త గనులు ప్రారంభించడం ద్వారానే నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. అటవీ శాఖ అనుమతులు రాగానే ఈ గని పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి మార్గదర్శకత్వంలో మందమర్రి ఏరియాను ఉత్పత్తి, రక్షణలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం. తెలిపారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, లక్ష్మణ్ లు ఇతర కార్మికులకు స్ఫూర్తిదాయకం. గని భద్రతను పాటిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో కార్మికులు భాగస్వాములు కావాలి. మేనేజ్మెంట్ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది, అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఏరియా జనరల్ మేనేజర్ మరియు అధికారులతో కలిసి గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జియం ఎన్. రాధాకృష్ణ, యంఆర్ఓ సతీష్ కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, కేకే5 గని మేనేజర్ శంభునాథ్ పాండే, వివిధ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణిలో డంపర్ ఆపరేటర్ల గా మహిళా మణులు

## 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు




హైదరాబాద్ ఎస్టేట్ 14మే
మంచిర్యాల జిల్లా మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. అక్కడ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని, కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER తెలుగు దిన పత్రిక hyderabadestate.co.in
15 శుక్రవారం మే 2026

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కొండమల్లేపల్లి
కొండమల్లెపల్లి మండలం గాజీనగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేట రమేష్,రమావత్ తులిసీరామ్, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు,రమావత్ శంకర్,చిన్న,తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష వరకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో లో ధరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, మే 1 4: నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా 10వ తరగతి పాస్, ఇంటర్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా మార్క్స్ / గ్రేడింగ్ ఆధారంగా రూ. 1 లక్ష వరకు స్కాలర్‌షిప్ కు ఎంపిక చేయడం జరుగుతుందని హైదరాబాద్, పంజాగుట్ట లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ 100 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులకు ఆన్‌లైన్‌లో శిక్షణ, ఈ ప్రోగ్రామ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది 100 కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులు ఆన్లైన్ లో నేర్చుకునేందుకు 1 లక్ష వరకు కోర్సు ఫీజు లో రాయితీ కల్పిస్తారు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఈ క్రింద తెలిపిన వెబ్సైటు లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవలెను.




ఆన్లైన్ లో అప్లై చేసుకునేందుకు వెబ్సైటు: www.nationalskillacademy.in

కాంటాక్ట్ ఫోన్ నెంబర్: 9505800050

## డప్పుల భారీ ప్రదర్శన పోస్టర్ రిలీజ్ చేసిన ద్వారపురెడ్డి పరమేశ్వర రావు




అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ద్వారపురెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ డా. బి. ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్బంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఆదేశాల మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడ లో డప్పు కళాకారుల ప్రదర్శన కార్యక్రమం మే 17 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం కి అనకాపల్లి జిల్లా తరపున పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరావు, విశాఖ డైరీ డైరెక్టర్ శీరం రెడ్డి సూర్యనారాయణ,బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాజు,బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ కొణతాల సాయి రాం ప్రసాద్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగేటి శివ, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్,బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆకాష్ కుమార్, నంబారు శ్రీను, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

### ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వము మరియు అధికారుల నిర్లక్ష్యమును అరికట్టాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్





మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత ఖబంబఎబత్శ్రీఖ ౹ాతీఖఎష్ఖుఎ్ఖతీ =వఎఎఎ గారు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రైతుల తరఫున వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో "తాలు తూకం" పేరుతో రైతుల నుండి అధిక కిలోలు దోపిడీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అక్రమాలను పూర్తిగా అరికట్టాలని, రైతులకు న్యాయం జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులను "తాలు" పేరుతో ఇబ్బందులకు గురి చేయకుండా, వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఏ ఎం ఏ ఎల్ కాలేజీ సెంటర్ ప్రాంత సమస్యలపై కోరిబిల్లి పరి ఆవేదన




అనకాపల్లి జిల్లా పరిధిలోని అమల్ కాలేజీ సెంటర్ ప్రాంతంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై సర్వజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు, ఎన్‌హెచ్ఆర్‌పీఎఫ్ హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి పరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పన్నుల రూపంలో వచ్చిన డబ్బును తిరిగి ప్రజల అభివృద్ధికే ఖర్చు పెట్టవ లసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. అమల్ కాలేజీ సెంటర్ పరిసరాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, వాహనదారులు మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా వీధి విద్యుత్ దీపాలు పనిచేయక పోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. రోడ్డుపై ఉన్న డివైడర్ కూలి నాలుగు రోజులు గడిచినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. అనకాపల్లి ప్రజలంటే అధికారులకు చిన్నచూపు ఉన్నట్టుగా కనిపిస్తోందని కోరిబిల్లి పరి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు వీధి లైట్లు పునరుద్ధరించాలని, కూలిన డివైడర్‌ను తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం...

### జిల్లాలో 'పిట్ ఎన్.డి.పి.ఎస్' చట్టం అమలు



జిల్లాలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ, యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న నేరస్థులపై అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, నిరంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక గంజాయి స్మగ్లర్‌పై ప్రిన్సిపల్ సెక్రటరీ గారి ఉత్తర్వుల మేరకుపిట్ ఎం డి పీ ఎస్ యాక్ట్ ను ప్రయోగించి జైలుకు తరలించడం జరిగింది. రోలుగుంట మండలం, బెన్నభూపాలపట్నం గ్రామానికి చెందిన చిన్నీ కృష్ణ గత కొంతకాలంగా వరుసగా గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడుతున్నాడు. ఇతనిపై ఇప్పటికే వివిధ పోలీస్ స్టేషన్లలో ఐదుకు పైగా కేసులు నమోదై ఉన్నాయి:
నర్సీపట్నం ఎక్సైజ్ పి.ఎస్
వరుస నేరాలకు పాల్పడుతూ సమాజానికి ముప్పుగా మారిన చిన్నీ కృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీనిని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ G.O.RT No. 712, తేదీ 11.05.2026 ద్వారా ఇతనిపై పిట్ ఎన్ డి.పి.ఎస్ యాక్ట్ అమలు చేయాలని ఆదేశించారు.
ఈ ఆదేశాల మేరకు కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు మరియు సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఈరోజు విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ చట్టం కింద అరెస్టయిన వ్యక్తికి ఏడాది వరకు బెయిల్ వచ్చే అవకాశం ఉండదు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదు. సాధారణ సెక్షన్లతో పాటు అవసరమైతే పిడి యాక్ట్ ,పిట్ ఎన్.డి.పి.ఎస్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తాము. ప్రజలు కూడా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలి" అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళాకు విశేష స్పందన....



అనకాపల్లి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో స్థాపించి విజయవంతంగా నడపబడుతున్న ఆస్క్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో సుమారు 152 మంది హాజరు కాగా 12 కంపెనీల వారు ఇంటర్వ్యూలు నిర్వహించారని అందులో 45 మంది ఎంపికయ్యారని దీనిలో 22 మంది ఆస్క్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 4.2 ఎల్ పి కళాశాల చైర్మన్ కొణతాల లక్ష్మీనారాయణ రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను కరస్పాండెంట్ కొణతాల బాలసుబ్రమణ్యం , ప్రెసిడెంట్ కాండ్రేగుల శ్రీనివాసరావు , ట్రెజరర్ కడిమిశెట్టి శ్రీనివాసరావు , ప్రిన్సిపల్ పిల్ల శిరీష , మరియు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఆయా కంపెనీలకు వారం పది రోజులలో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు

## డైట్ లో ఘనంగా ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం





దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్‌లో ఫ్యాకల్టీ సభ్యుల నైపుణ్యతాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఐదు రోజుల పాటు నిర్వహించబడుతుంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైకుంఠ రావు తో పాటు ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ పూర్ణ ప్రియ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా "డేటాప్రో" సంస్థ
ఆర్&డి విభాగాధిపతి విజయ్ కుమార్ లోకనాథం పాల్గొని "క్వాంటం కంప్యూటింగ్" అనే ఆధునిక సాంకేతిక అంశంపై ఫాకల్టీ సభ్యులకు అవగాహన కల్పించారు. క్వాంటం కంప్యూటింగ్ భవిష్యత్ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీసే ఆధునిక కంప్యూటింగ్ విధానం అని ఆయన వివరించారు. సాంప్రదాయ కంప్యూటర్ల కంటే వేగవంతమైన డేటా ప్రాసెసింగ్ సామర్థ్యంతో పరిశోధనలు, సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వయసుపై చర్చ.. టబు అసహనం



సినీ రంగంలో నటీమణుల వయసుపై సమాజం, పరిశ్రమ చూపిస్తున్న అత్యుత్సాహంపై టబు ఘాటుగా స్పందించారు. "మన వయసు గురించి మనకంటే ఇతరులకే ఎక్కువ ఆందోళన ఉంటుంది" అని ఆమె ఎద్దేవా చేశారు. వయసు పెరగడం అనేది సహజమైన ప్రక్రియ అని, అది ఒక్క రోజులో జరిగేది కాదని ఆమె గుర్తు చేశారు. మహిళలు సాధిస్తున్న విజయాల కంటే వారి వయసు గురించి చర్చించడం బాధాకరమని, దీనివల్ల నటీమణులపై అనవసరమైన ఒత్తిడి పెరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలను తిరస్కరించే విషయంలో తాను అనుసరించే పద్ధతిని కూడా ఆమె వివరించారు. చాలా మంది డేట్స్ లేవని అబద్ధం చెప్పమని సలహా ఇచ్చినా, తాను మాత్రం స్క్రిప్ట్ నచ్చకపోతే ఆ విషయాన్ని ముఖం మీదనే చెప్పేస్తానని టబు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె తన తాజా చిత్రం 'భూత్ బంగ్లా' విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న 'స్లమ్ డాగ్' చిత్రంలో నటిస్తున్నారు. నాగార్జున 100వ చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషించబోతున్నారు.

## సూర్య 'కరుప్పు'కు ఊహించని బ్రేక్.. చివరి నిమిషంలో వాయిదా, షోలు రద్దు



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన 'కరుప్పు' చిత్రానికి విడుదల రోజున ఊహించని అడ్డంకి ఎదురైంది. ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం, మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సి ఉండగా చివరి నిమిషంలో వాయిదా పడింది. దీంతో ఈరోజు ఉదయం ప్రదర్శితం కావాల్సిన ఎర్లీ మార్నింగ్ షోలు రద్దయ్యాయి. ఆర్థికపరమైన సమస్యల కారణంగానే ఈ సినిమా విడుదల నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు రూ.50 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో సినిమాకు ఫైనాన్షియల్ క్లియరెన్స్ లభించలేదని సమాచారం. ఈ సమస్యను పరిష్కరించేందుకు నిర్మాతలు ఎస్ఆర్ ప్రభు, ఎస్ఆర్ ప్రకాష్ బాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామంతో భారత్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ ప్రీమియర్ షోలను రద్దు చేశారు. ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు షోలను తొలగించి, అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న ప్రేక్షకులకు డబ్బులు తిరిగి చెల్లించే ప్రక్రియను ప్రారంభించాయి. సినిమాపై పాజిటివ్ బజ్ ఉండటంతో భారీ ఓపెనింగ్స్ వస్తాయని భావిస్తున్న తరుణంలో ఈ అవాంతరం ఎదురవ్వడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. "తప్పనిసరి పరిస్థితుల కారణంగా 'కరుప్పు' ఉదయం 9 గంటల షోలను రద్దు చేస్తున్నాం. అందరికీ మా క్షమాపణలు" అని నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మరోవైపు, "నిర్మాతలు సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు" అని దర్శకుడు ఆర్‌జే బాలాజీ పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితితో సినిమా ఎప్పుడు విడుదలవుతుందనే దానిపై గందరగోళం నెలకొంది.

## దర్శకుడిగా మారుతున్న హీరో రామ్...



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారనున్నారు. 'దేవదాసు' చిత్రంతో హీరోగా రామ్ ప్రయాణం మొదలైంది. తనదైన నటన, చలాకీతనంతో, అదిరిపోయే డ్యాన్సులతో అభిమానులను సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్ ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకోనున్నారు. రామ్ హీరోగా నటిస్తున్న తదుపరి చిత్రంలో అభిమానులకు అదిరిపోయే వార్త సిద్ధమైంది. హీరోగా తన 23వ చిత్రానికి రామ్ స్వయంగా దర్శకత్వం వహించనున్నాడు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రేపు శుక్రవారం ఉదయం 10:08 గంటలకు అట్టహాసంగా వెలువడనుంది. తాను దర్శకుడిగా మారనున్నట్లు రామ్ రేపు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో, ఆయనే దర్శకత్వం చేయాలనుకుంటున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయ్యాక, తర్వాత రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అభిమానులు రేపు రామ్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

## మహేష్ బాబు బాలీవుడ్ లో నటించకపోవడానికి అసలు కారణం ఇదే: రాహుల్ దేవ్



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు బాలీవుడ్ ఎంట్రీపై గతంలో చేసిన 'బాలీవుడ్ నన్ను భరించలేదు' అనే వ్యాఖ్య ఎంతటి చర్చకు దారితీసిందో తెలిసిందే. తాజాగా ఈ అంశంపై నటుడు రాహుల్ దేవ్ స్పందించారు. మహేష్ బాబుకు హిందీ భాష రాకపోవడం వల్లే ఆయన బాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటున్నారని సరదాగా వ్యాఖ్యానించారు. ఇటీవల ఓ హిందీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ దేవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహేష్ వ్యాఖ్యపై అడిగిన ప్రశ్నకు ఆయన నవ్వుతూ, "ఆయనకు భాష రాదు, అందుకే బాలీవుడ్ లో నటించడంలేదు... నిజం అదే" (ఉన్‌కో జుబాన్ నహీ ఆతి, సహీ బాత్ తో యే హై) అని అన్నారు. కొన్నేళ్ల క్రితం 'మేజర్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మహేష్ బాబు తన బాలీవుడ్ ఎంట్రీపై స్పందించారు. "నాకు హిందీలో చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ వాళ్లు నన్ను భరించలేరని అనుకుంటున్నాను. నా సమయాన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. తనకు తెలుగు సినిమా పరిశ్రమలో లభిస్తున్న స్టార్‌డమ్, ప్రేమతో సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, మహేష్ బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తన తదుపరి చిత్రం కోసం సిద్ధమవుతున్నారు. 'వారణాసి' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్రలు పోషించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎత్తుల భయాన్ని జయించా: రష్మిక



ప్రస్తుతం కొచ్చిలో 'మైసా' చిత్ర షూటింగ్‌లో ఉన్న రష్మిక, తనకు ఎంతో కాలంగా ఉన్న 'ఎత్తుల భయాన్ని' అధిగమించినట్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం ఆమె డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో ఆమె చేతులు, కాళ్లకు గాయాలైనా లెక్కచేయకుండా షూటింగ్‌ను కొనసాగించడం ఆమె అంకితభావానికి నిదర్శనం. అడవులు, ట్రెక్కింగ్‌లు, వర్షాల మధ్య ఈ షూటింగ్ తనకు కొత్త శక్తిని ఇచ్చిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మరోవైపు, రష్మిక - విజయ్ దేవరకొండ జోడీ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. వీరిద్దరూ కలిసి నటించిన ఒక వాణిజ్య ప్రకటన ఇన్‌స్టాగ్రామ్‌లో 9.1 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక లైక్స్ పొందిన రెండో ప్రకటనగా రికార్డు సృష్టించింది. విశేషమేమిటంటే, ఈ జాబితాలో 11.5 మిలియన్ల లైక్స్‌తో మొదటి స్థానంలో ఉన్నది కూడా ఈ జోడీకి సంబంధించిన మరో ప్రకటన కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ కలిసి 'రణబాలి' అనే చిత్రంలో నటిస్తున్నారు.

# శర్వానంద్ సరసన ఛాన్స్ కొట్టేసిన మానస వారణాసి!





టాలీవుడ్ స్టార్ శర్వానంద్, వరుస హిట్‌లతో దూసుకుపోతూ తన మార్కెట్‌ను పెంచుకుంటున్నారు. తాజాగా ఆయన సీనియర్ దర్శకుడు శ్రీనువైట్లతో చేతులు కలపడం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీనువైట్ల అంటేనే మనకు గుర్తొచ్చేది కడుపుబ్బ నవ్వించే వినోదం. అయితే ఈసారి ఆయన కేవలం కామెడీకే పరిమితం కాకుండా, దానికి 'టైమ్ ట్రావెల్' అనే సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్‌ను జోడిస్తున్నారు. శర్వానంద్ టైమింగ్‌కు, శ్రీనువైట్ల మార్క్ హ్యూమర్‌కు తోడు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త మేజిక్ జరుగుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జులైలో సెట్స్ పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమాను నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడినట్లు కనిపిస్తోంది. మొదట స్టార్ హీరోయిన్ల పేర్లు వినిపించినప్పటికీ, చివరకు మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని ఖరారు చేసినట్లు సమాచారం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో నటిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న మానసకు, శర్వానంద్ పక్కన ఇది ఒక గోల్డెన్ ఛాన్స్ అని చెప్పాలి. ఈ కొత్త జోడీ వెండితెరపై ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఫీల్‌ను ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# చాక్లెట్ డ్రెస్ లో ప్రగ్యా జైస్వాల్ 'కోకో' మ్యాజిక్!



తెలుగు తెరపై 'కంచె'తో క్లాస్ లుక్, 'అఖండ'తో మాస్ హిట్ అందుకున్న పొడుగుకాళ్ల సుందరి ప్రగ్యా జైస్వాల్, సోషల్ మీడియాలో మరోసారి హీట్ పెంచేసింది. తాజాగా ఆమె షేర్ చేసిన "కోకో కోచర్" ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. చాక్లెట్ బ్రౌన్ కలర్ డ్రెస్సులో మెరిసిపోతున్న ప్రగ్యా..మరి ఆ అద్భుతమైన డ్రెస్ విశేషాలు మీకోసం..

చాక్లెట్ బ్రౌన్ డ్రెస్సులో రాయల్ లుక్:

ప్రగ్యా ఈసారి ఎంచుకున్న డ్రెస్ చాలా వెరైటీగా ఉంది. ప్రముఖ డిజైనర్ బబితా మల్కాని డిజైన్ చేసిన ఈ 'చాక్లెట్ బ్రౌన్ కోచర్' డ్రెస్ ఆమె ఫిగర్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. ఇక ప్రీమియం సాటిన్ మరియు ఫాయిల్ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో రూపొందించిన ఈ గౌన్, ప్రగ్యాకు ఒక లగ్జరీ లుక్‌ను ఇచ్చింది. ముఖ్యంగా ఆ డ్రెస్సు రంగు ఆమె స్కిన్ టోన్‌కు మరింత గ్లోను జోడించింది.

డిజైన్ హైలైట్స్ ఇవే:

ఈ డ్రెస్సులో డిజైనర్ చూపించిన క్రియేటివిటీ అద్భుతం. బాడీ పార్ట్ దగ్గర సన్నని పైపులు మరియు థ్రెడ్ ఎంబ్రాయిడరీతో మెరుపులు జోడించారు. హై సైడ్ స్లిట్ ఉండటంతో ప్రగ్యా మరింత గ్లామరస్‌గా కనిపిస్తోంది. ఇక ఒక వైపు నేలను తాకేలా ఉన్న లాంగ్ టెయిల్ ఈ డ్రెస్‌కు ఒక 'మోడరన్ యువరాణి' కళను తెచ్చిపెట్టింది. దీనికి తగ్గట్టుగా ఆమె ధరించిన జ్యువెలరీ కూడా హైలైట్‌గా నిలిచింది.

కెరీర్ పరంగా ఎలా ఉందంటే?:

సినిమాల విషయానికి వస్తే, ప్రగ్యా జైస్వాల్ కెరీర్‌లో కంచె, జయ జానకి నాయక, అఖండ వంటి మంచి హిట్స్ ఉన్నప్పటికీ, ఆమెకు సరైన బ్రేక్ రావడం లేదు. సీనియర్ హీరోల పక్కన ఆమె జోడీ బాగుంటుందని పేరున్నా, ప్రస్తుతం అదృష్టం కోసం వేచి చూస్తోంది. అయితే అవకాశాలు ఉన్నా లేకున్నా, సోషల్ మీడియా ద్వారా తన అభిమానులను మాత్రం అస్సలు బోర్ కొట్టించదు ఈ అమ్మడు.

అందానికి మెడిసిన్ ఏంటో తెలుసా?:

ఇక ఇలాంటి ఫ్యాషన్ డ్రెస్సులు వేసుకోవడం, నచ్చినట్టుగా ఫోటో షూట్లు చేసుకోవడం వల్ల వచ్చే కాన్ఫిడెన్స్ మరియు ఆనందమే తన అందానికి రహస్యమని ఆమె పరోక్షంగా చెబుతోంది. ఆమె స్మైల్ మరియు కాన్ఫిడెన్స్ చూస్తుంటే అది నిజమే అనిపిస్తోంది.

ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ 'చాక్లెట్ బ్యూటీ' ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. డ్రెస్సు ఏదైనా దానికి తనదైన స్టైల్‌తో ప్రాణం పోయడం ప్రగ్యాకు వెన్నతో పెట్టిన విద్య. మరి త్వరలోనే ఈ అమ్మడు మళ్ళీ వెండితెరపై పెద్ద సినిమాలతో మెరవాలని కోరుకుందాం.